## అమ్రాబాద్‌లో కొత్త అడ్వెంచర్...

మహబూబ్‌నగర్,వన్యప్రాణి, ప్రకృతి ప్రేమికులకు తెలంగాణ అటవీ శాఖ తీపి కబురు అందించింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో త్వరలోనే 20 కిలోమీటర్ల సరికొత్త 'కొల్లాం' సఫారీ మార్గాన్ని ప్రారంభించనున్నట్లు అటవీ అధికారులు వెల్లడించారు. ఇందుకోసం రహదారి పనులను ఇప్పటికే పూర్తి చేశారు. ప్రస్తుతం అమ్రాబాద్‌లో మూడు రకాల సఫారీలు అందుబాటులో ఉన్నాయి. ఫరాహాబాద్ సఫారీ మె?త్తం 16 కి.మీ. ప్రయాణం కాగా... 7 సీట్ల వాహనానికి రూ. 3 వేలు ఛార్జ్ చేస్తున్నారు. గుండం సఫారీ దట్టమైన అడవిలో 35 కి.మీ. ప్రయాణం కాగా..వాహనానికి రూ. 5 వేలు, అక్కమహాదేవి గుహల సఫారీ 14 కి.మీ ప్రకృతి అందాల మధ్య ప్రయాణానికి.. 5 సీట్ల వాహనానికి రూ. 3 వేలు వసూలు చేస్తున్నారు.ఈ సఫారీ కార్యకలాపాలన్నీ కూడా స్థానిక చెంచు గిరిజనులే నిర్వహిస్తున్నారు. మొత్తం 18 సఫారీ వాహనాలకు వారే డ్రైవర్లుగా, నేచర్ గైడ్‌లుగా వ్యవహరిస్తూ పర్యాటకులకు అడవి గురించి వివరిస్తారు. దీని ద్వారా వచ్చే ఆదాయాన్ని నేరుగా 'టైగర్ కన్జర్వేషన్ ఫౌండేషన్'కు, గిరిజనుల జీవనోపాధికి మళ్లిస్తున్నారు. పర్యావరణానికి హాని కలగకుండా టైగర్ రిజర్వ్‌లో పలు అభివృద్ధి పనులు చేపట్టారు.


# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 10 సంచిక :282 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: శుక్రవారం 23-01-2026 | పేజీలు:4 వెల: 2.00


## దావోస్.. డెస్టినేషన్ మీటింగ్ అడ్డలా మారింది: రామచందర్ రావు



హైదరాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కావాలని బీజేపీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు రాష్ట్ర బీజేపీ చీఫ్ రామచందర్ రావు. సింగరేణి నైనీ కోల్ బ్లాక్ టెండర్ల అవకతవకలపై విచారణ జరగాల్సిందేనని డిమాండ్? చేశారు. కాంగ్రెస్? నేతలు దావోస్? వెళ్లి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ తీరుపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్ర కమిటీ సభ్యులకు బాధ్యతలు అప్పగించి నాలుగు నెలలు పూర్తి, అనుబంధ విభాగాల పనితీరుపై ఆయన సమీక్ష చేశారు. ఈ క్రమంలో రాష్ట్ర కమిటీ పనితీరుపై రామచందర్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం, రామచందర్? రావు మాట్లాడుతూ.. బీజేపీ అగ్రనేతలతో రెండు ఉమ్మడి జిల్లాలకు ఒకటి చొప్పున ఐదు భారీ బహిరంగ సభలకు ప్లాన్ చేస్తున్నాం. జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ లాంటి వారి సభల కోసం బీఎల్ సంతోష్?కి ప్రతిపాదనలు పంపాం అని అన్నారు.ఇదే సమయంలో తెలంగాణ రాజకీయాలపై స్పందిస్తూ..'సింగరేణి నైనీ కోల్? టెండర్ల విషయంలో రాష్ట్రం కోరితే సీబీఐ విచారణకు కేంద్రం సిద్ధంగా ఉంది. సీబీఐకి ఇస్తే 2014 నుంచి ఇప్పటివరకు జరిగిన అక్రమాలపై దర్యాప్తు జరగాలన్నది బీజేపీ డిమాండ్. దావోస్ వెళ్లిన సీఎం రేవంత్ లాస్ట్ టైం వెళ్లినప్పుడు తెచ్చిన పెట్టుబడులు ఎక్కడ పెట్టారో చూపెట్టాలి. ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో చెప్పాలి. దావోస్ వెళ్లి చేస్తున్నారు?. మంచు చూడటానికి వెళ్లారా?. దావోస్ డెస్టినేషన్ మీటింగ్ అడ్డలా మారింది. పెట్టుబడులు తేవడంతో కాంగ్రెస్? ప్రభుత్వం విఫలమైంది. రెండు దావోస్ పర్యటనల్లో వచ్చిన పెట్టుబడులపై శ్వేతపత్రం విడుదల చేయాలి. కాంగ్రెస్, బీఆరచవతీచస్ వైఫల్యం చెందాయి కాబట్టి ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు' అని చెప్పుకొచ్చారు.

## తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ముందుకెళ్తాం: రేవంత్ రెడ్డి

దావోస్: తెలంగాణలో పారిశ్రామిక ప్రగతికి ఉన్న సానుకూల అవకాశాలు, అనుకూల వాతావరణం, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు గురించి ప్రపంచ ఆర్థిక సదస్సు ప్రతినిధులతో ముఖ్యమంత్రి రేవంత్ పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విధానాలను ప్రపంచానికి చూపించాలన్న ఆలోచనలను వివరించారు. ప్రతి ఏటా దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సు అనంతరం, దానికి ఫాలోఅప్?గా హైదరాబాద్?లో జూలై, ఆగస్టు నెలల్లో సమావేశం నిర్వహిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సదస్సు ప్రతినిధుల ముందు ప్రతిపాదించారు. ప్రపంచ ఆర్థిక సదస్సులోని తెలంగాణ పెవిలియన్?లో ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌కు చెందిన ఫోర్త్ ఇండస్ట్రియల్ రివల్యూషన్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జర్గెన్స్, ఫోరం డిజిటల్ ఎకానమీ స్ట్రాటజీ హెడ్ మంజు జార్జ్ తో సమావేశమయ్యారు.జూలై, ఆగస్టు నెలల్లో ఫాలోఅప్? సమావేశం నిర్వహించాలన్న ముఖ్యమంత్రి ప్రతిపాదనపై ఫోరం ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. దావోస్ సదస్సులో జరిగిన చర్చలు, తీసుకున్న నిర్ణయాల పురోగతిని సమీక్షించుకునేందుకు ఫాలోఅప్ సమావేశం ఎంతో ఉపకరిస్తుందని అభిప్రాయపడ్డారు.ఆ విషయంలో సమీప భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటామని జెరెమీ జర్గెన్స్ చెప్పారు. చైనాలో ప్రతి ఏడాది 'సమ్మర్ దావోస్' జరుగుతోందని, అలాగే సౌదీ అరేబియా కూడా ఆసక్తి ప్రదర్శిస్తోందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్, 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే రోడ్?మ్యాప్, లక్ష్యాలను సిఎం సమావేశంలో సమగ్రంగా వివరించారు. తెలంగాణ విజన్ లక్ష్యాలు పరస్పర సహకారానికి అవకాశం కల్పించేలా ఉన్నాయని జెరెమీ జర్గెన్స్ ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో తాము భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపారు. హైదరాబాద్?లో జరిగిన బయోఆసియా 2024



సందర్భంగా ప్రారంభించిన సి4ఐఆర్ తెలంగాణ పురోగతిపై ఈ సమావేశంలో చర్చలు జరగడంతో పాటు ఆరోగ్యం, లైఫ్ సైన్సెస్ రంగాలకు సంబంధించి వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ భారత్?లో ప్రారంభించిన తొలి థీమాటిక్ సెంటర్ అదేనని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, తెలంగాణ రైజింగ్ విజన్?లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మూడు జోన్ల నమూనాను వివరించారు. క్యూర్, ప్యూర్, రేర్ అనే ఆర్థిక అభివృద్ధి వ్యూహంతో పాటు భారత్ ఫ్యూచర్ సిటీ ఏర్పాటును వివరించారు. ఇది నెట్-జీరో గ్రీన్?ఫీల్డ్ స్మార్ట్ సిటీ ప్రాజెక్టుగా, దేశంలో సుస్థిర అభివృద్ధికి రోల్ మోడల్ సిటీగా నిలుస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఏరోస్పేస్, డిఫెన్స్, బయో-డిజైన్, సాఫ్ట్?వేర్, ఫార్మా రంగాల్లో హైదరాబాద్?కు ఉన్న అనుకూలతలను వివరించారు. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.

## గ్రూప్-1 తీర్పు ఇంకా రెడీ కాలేదు: హైకోర్టు

హైదరాబాద్,గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష విషయంలో నెలకొన్న ఉత్కంఠ కొనసాగనుంది. ఈ అంశంపై తెలంగాణ హైకోర్టు ఇవాళ తీర్పు ఇవ్వాల్సి ఉండగా.. అది కాస్త వాయిదా పడింది. ఈ తీర్పుతో అప్పాయింట్?మెంట్? లెటర్లు అందుకున్న అభ్యర్థుల భవితవ్యం తేలాల్సి ఉండేది. అయితే.. గత నెలలోనే సంబంధిత పిటిషన్లపై తీర్పు రిజర్వ్ చేసిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్? జి.ఎం.మొహియుద్దీన్ ధర్మాసనం.. తీర్పును ఇవాళ్టికి వాయిదా వేసింది. అయితే ఇవాళ్టి తీర్పును ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు తెలిపింది. తీర్పు ఇంకా రెడీ కాలేదని డివిజన్ బెంచ్ వెల్లడించింది.2024 అక్టోబర్? 21 నుంచి 27 వరకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన పత్రాల మూల్యాంకనంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని, దీనిపై న్యాయ విచారణ జరిపించాలని కోరుతూ సిద్దిపేట్? శివనగర్?కు చెందిన కె.పరుశరాములు తోపాటు మరికొందరు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ చేపట్టిన హైకోర్టు సింగిల్? జడ్జి.. మార్చి 10న వెలువరించిన తుది మార్కుల జాబితా, మార్చి 30న ప్రకటించిన జనరల్? ర్యాంకింగ్? జాబితాను రద్దు చేశారు. అలాగే..గ్రూప్-1 మెయిన్స్ అన్ని సమాధాన పత్రాలను తిరిగి మూల్యాంకనం చేసి ఫలితాలను ప్రకటించాలని కమిషన్?ను ఆదేశించారు. ఇది సాధ్యంకాని పక్షంలో మెయిన్స్ రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని చెప్పారు. అయితే ఈ జడ్జి ఆదేశాలను సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు పలువురు సెలక్ట్ అయిన అభ్యర్థులు వేసిన పిటిషన్లను సీజే ధర్మాసనం విచారణ జరిపి తీర్పు వాయిదా వేసింది. తీర్పుతో 563 మంది అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. ఇప్పటికే వీళ్లు అప్పాయింట్?మెంట్? లెటర్లు అందుకున్న సంగతి తెలిసిందే.




### వాదనలు ఇలా..

టీజీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ ఎ.సుదర్శన్?రెడ్డి వాదనలు వినిపిస్తూ.. నిబంధనల ప్రకారం పారదర్శకంగా పరీక్షలు జరిగాయన్నారు. మూల్యాంకనంలో అవకతవకలు జరగకూడదన్న లక్ష్యంతో ఇద్దరి చేత చేయించారని తెలిపారు. పరీక్ష కేంద్రాల పెంపు, పరిపాలనాపరమైన సౌలభ్యం కోసం ప్రిలిమ్స్?కు, మెయిన్స్‌కు హాల్‌టికెట్లను వేర్వేరుగా జారీ చేసిందని చెప్పారు. పరీక్షల్లో కాపీయింగ్ జరిగిందని ఎలాంటి ఆరోపణలు లేవని వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థుల తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. పరీక్షల్లో అర్హత సాధించలేనివారు కోర్టును ఆశ్రయించారన్నారు. రెండు హాల్ టికెట్లు ఉంటాయని పరీక్షలకు ముందే వెల్లడించినా అప్పుడు అభ్యంతరం చెప్పకుండా, ఫలితాలు విడుదలయ్యాక పిటిషన్? వేయడం చెల్లదన్నారు.తీర్పు.. ఇవాళ వెలువడాల్సిన తీర్పు ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా పడింది.

## అసెంబ్లీలో హైడ్రామా.. మధ్యలోనే వెళ్లిపోయిన గవర్నర్



బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల ప్రారంభంలోనే అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. నేడు ఉభయ సభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించాల్సిన గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్. .ప్రభుత్వం రూపొందించిన ప్రసంగాన్ని పూర్తిగా చదవకుండానే నిష్క్రమించారు. కేవలం రెండు లైన్లు మాత్రమే చదివి, తన ప్రసంగాన్ని ముగించడం సభలో తీవ్ర కలకలం రేపింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన వివాదాస్పద చట్టంపై ప్రభుత్వం ప్రస్తావించిన కొన్ని పేరాలపై గవర్నర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ వ్యాఖ్యలు ప్రభుత్వ ప్రచారంలో భాగంగా ఉన్నాయంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఈ ఘటన బీజేపీయేతర రాష్ట్రాల్లో గవర్నర్లకు, రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య పెరుగుతున్న అగాధానికి అద్దం పడుతోంది. తమిళనాడు గవర్నర్ ఆరచవతీచన్ రవి అసెంబ్లీ నుండి వాకౌట్ చేసిన మరుసటి రోజే కర్ణాటకలో ఈ తరహా ఘటన జరగడం గమనార్హం. అంతకుముందు కేరళ గవర్నర్ కూడా తన ప్రసంగంలోని కొన్ని భాగాలను చదవకుండా వదిలేశారు.కర్ణాటక ప్రభుత్వం రూపొందించిన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వ విధానాలలోని దాదాపు 11 పేరాలను తొలగించాలని గవర్నర్ గెహ్లాట్ ముందే సూచించారు. అయితే, ప్రభుత్వం వాటిని మార్చకపోవడంతో ఈ ప్రతిష్టంభన నెలకొంది. కాగా గవర్నర్ తీరుపై ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని చదవకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 176 మరియు 163 ఉల్లంఘన అని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగబద్ధంగా నిర్వర్తించాల్సిన బాధ్యతను గవర్నర్ విస్మరించారని, దీనిపై నిరసన తెలపడంతో పాటు సుప్రీం కోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని సీఎం తెలిపారు.

## శామీర్‌పేటలో హైడ్రా కూల్చివేతలు...



మేడ్చల్: జిల్లాలోని శామీర్‌పేటలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. 30 ఏళ్ల క్రితం 20 ఫీట్ల రోడ్డు కబ్జా చేసి ప్రహరీ గోడ నిర్మించారు. అయితే దీనిపై ఫ్రెండ్స్? కాలనీ వాసులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. ప్రహరీ గోడ కూల్చివేసి రోడ్డు డైరెక్షన్ ఇవ్వడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. రూ. 3 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. 15 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని కాపాడిన హైడ్రా.. మియాపూర్? విలేజ్? ముక్తా మహబూబ్?పేటలో ఆక్రమణలను తొలగించింది. ప్రభుత్వ ఆక్రమిత భూములపై హైడ్రా చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రభుత్వ ఆక్రమిత భూమి చిన్నదా.. పెద్దదా అని కాకండా హైడ్రా కూల్చివేతలు చేపడతూ వస్తుంది. గత కొంతకాలంగా తెలంగాణలోని హైదరాబాద్ నగర పరిధిలోని అనేక ఆక్రమిత భూములన హైడ్రా కాపాడింది. కాగా, గత ఏడాది నవంబర్‌లో నగరంలోని గచ్చిబౌలి సంధ్య కన్వెన్షన్ సమీపంలో అక్రమ కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించింది. ఇక్కడి ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఅవుట్?లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టారంటూ హైడ్రాకు ఫిర్యాదు అందడంతో అధికారులు పరిశీలించారు. అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు గుర్తించారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లేఔట్ లో అక్రమ కట్టడాలను నేలమట్టం చేసింది. అనుమతులు లేని షేడ్స్ కట్టడాలను హైడ్రా సిబ్బంది తొలగించారు.

## కుక్కలకు విషం పెట్టి చంపడంపై సీతక్క సీరియస్...

హైదరాబాద్: కుక్కలకు విషం పెట్టి చంపడంపై పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలకు మార్గదర్శకాలు జారీ చేశారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో వీధి కుక్కలను విషప్రయోగంతో చంపిన ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం సీరియస్?గా తీసుకుందని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని.. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసినట్టు మంత్రి సీతక్క తెలిపారు. వీధి కుక్కల బెడద ఉందన్న నెపంతో అమానుషంగా కుక్కలను చంపడం చట్టవిరుద్ధం మాత్రమే కాదని, మానవత్వానికి పూర్తిగా విరుద్ధమన్నారు. ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని సీతక్క పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా యాచారం గ్రామంలో వంద కుక్కలకు విషపూరిత ఇంజక్షన్లు ఇచ్చి చంపిన విషయం తెలిసిందే. గతంలో కామారెడ్డి జిల్లాలోని మాచారెడ్డి మండల పరిధిలోని గ్రామాలలో 600 కుక్కలకు విషం పెట్టి చంపారు. యాచారం, కామారెడ్డి జిల్లాలో ఘటనలో సర్పంచ్, కార్యదర్శి,



వార్డు మెంబర్?పై జంతువులపై క్రూరత్వ నివారణ చట్టం కింద కేసు నమోదు చేసిన విషయం విధితమే. వీధి కుక్కల బెడద ప్రజలకు ఇబ్బందిగా ఉన్న మాట వాస్తవమేనని, వాటిని చంపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాదు అని పర్యావరణ సమతుల్యతకు కూడా ముప్పు వాటిల్లుతుంది.

## బీఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా సమష్టిగా కృషి చేయాలి

కోరుట్ల : మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పిలుపునిచ్చారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పార్టీ తరుపున మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల నుంచి గురువారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమమే పార్టీని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. టికెట్లు ఎవరికి వచ్చినా ఐక్యమత్యంతో పనిచేసి పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీపై ప్రజలకు ఉన్న నమ్మకంతో పార్టీ నుంచి పోటీ చేసేందుకు నాయకులు ముందుకు రావడం సంతోషం కలిగిస్తుందని



వివరించారు.మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు బీఆరచవతీచస్ నాయకుల నుంచి దరఖాస్తులు వెలువెత్తుతున్నాయి. గురువారం ఒకేరోజు 122 మంది ఆశావాహులు దరఖాస్తులు అందజేశారు. ఒక్కోవార్డు నుంచి నలుగురైదుగురు ఆశావహులు ఆసక్తి చూపుతున్నారు.

## స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా భారత్.. ఇదే ప్రధాని విజన్



హైదరాబాద్, జనవరి 22: ప్రధాని నరేంద్ర మోదీ.. దేశాన్ని స్పోర్ట్స్ పవర్ హౌస్‌గా మార్చాలని విజన్‌గా పెట్టుకున్నారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.గురువారం సంసద్ ఖేల్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఎల్బీ స్టేడియంలో క్రికెట్ ఆడారు గవర్నర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటలు కేవలం మెడల్స్ కోసమే కాదని.. దేశ ఆత్మవిశ్వాసాన్ని ప్రపంచానికి చూపేందుకు స్పోర్ట్స్ ఒక శక్తిమంతమైన మార్గమని గవర్నర్ వివరించారు. స్వచ్ఛ భారత్ ఒక ఉద్యమంగా మారిందని, యోగాను ప్రపంచ వ్యాప్తంగా తీసుకెళ్లినట్లు తెలిపారాయన.ప్రధాని మోదీ పాలసీలను ప్రజా ఉద్యమాలుగా మార్చడంలో ఆయన నాయకత్వ సామర్థ్యం అద్భుతమైనదని కొనియాడారు జిష్ణుదేవ్ వర్మ. ఈశాన్య రాష్ట్రాల నుంచి అన్ని మెడల్స్ వస్తాయని ఊహించలేదని, త్రిపుర నుంచి ఒలింపిక్స్?కు పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. తెలంగాణలోనూ మంత్రి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. క్రీడాకారులు, క్రీడా ప్రేమికులు ఇంత స్థాయిలో పాల్గొనడం సంతోషకరమని గవర్నర్ అభివర్ణించారు. క్రీడలు ప్రజలకు ఎన్నో నేర్పుతాయన్నారు. ఇది వికసిత్ భారత్ కోసం వేసే ముందడుగు అని.. 'స్వస్థ భారత్, శ్రేష్ఠ భారత్'కు ఇది తొలి అడుగు అని గవర్నర్ ఉద్ఘాటించారు.

## డ్రోన్ కెమెరాలతో నిఘా

ఒంగోలు:విద్యార్థులు భద్రతతో, ప్రశాంత వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో ప్రకాశం జిల్లా వ్యాప్తంగా స్కూల్స్, కాలేజీల పరిసరాల్లో పోలీసు నిఘాను సమర్ధవంతమైన భద్రతా చర్యలు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.జిల్లా పిసిఆర్, డ్రోన్ కెమెరాల ఇంచార్జి ఇన్స్పెక్టర్ దుర్గప్రసాద్ ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ ప్రారంభం , ముగింపు సమయాల్లో పోలీసు బీట్స్తో పాటు డ్రోన్ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేసారు. జరిగింది. విద్యార్థులు స్కూల్స్, కాలేజీలకు వెళ్లే సమయంలో మోటార్ సైకిళ్లు, ఆటోల్లో వేధింపులకు పాల్పడే అకతాయిలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి అనుచిత చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అయన స్పష్టం చేశారు.తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్స్, కాలేజీల వద్ద దింపే సమయంలో పరిసర ప్రాంతాలపై కాస్త శ్రద్ధ చూపాలని, ఏవైనా అనుమానంగా అనిపిస్తే సమీప పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ మరియు కాలేజీల వద్ద బయట రహదారి కనిపించే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే మంచిదని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పరిసరాల్లో జరుగుతున్న అంశాలను సులభంగా గమనించవచ్చని తెలిపారు. స్కూల్స్ లేదా కాలేజీల పరిసర ప్రాంతాల్లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. స్కూల్ ప్రారంభానికి ముందు ఉదయం మరియు సాయంత్రం వేళల్లో ఉపాధ్యాయులు స్కూల్ పరిసరాలను కాస్త గమనిస్తే భద్రత మరింత మెరుగవుతుందని పోలీసులు తెలిపారు.అలాగే స్కూల్స్ లేదా కాలేజీల పరిసరాల్లో ఇబ్బందులు కలిగించే లేదా వేధింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## ఏపీలో గెలిచేది ఆ పార్టీనా ?

అమరావతి,రాజకీయ పార్టీలకు ఆత్మ విశ్వాసం ఉండాలి, క్యాడర్ కి నైతిక స్థైర్యం కలిగించాలి. కానీ అదే సమయంలో ఆ ధీమా కాస్తా అతి ధీమాగా మారకూడదు, వైసీపీ విషయం తీసుకుంటే అదే ఎక్కువగా కనిపిస్తుంది. వైసీపీ 2024 లో వై నాట్ 175 అని ఎన్నికలకు వెళ్ళిన సంగతి తెలిసిందే. కచ్చితంగా తామే అధికారంలోకి వస్తామని అధినేత జగన్ నుంచి అంతా పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దాంతో అదే నిజం అవుతుందని చాలా మంది అనుకున్నారు. కానీ ఓట్ల లెక్కింపు మొదలు కాగానే సీన్ రివర్స్ అయింది. వైసీపీకి ఏకంగా 11 సీట్లు దక్కి దారుణమైన పరాజయం లభించింది. ఇదంతా ఆ పార్టీ అతి విశ్వాసంతో చేసుకున్నదే అని అంటారు. సరైన విధంగా చెక్ చేసుకోకుండా అంతా తామే అని ఫీల్ గుడ్ అనుకుంటూ ముందుకు సాగిందని విమర్శలు వచ్చాయి.

కట్ చేస్తే సేమ్ సీన్ :

ఇక వైసీపీ ఓటమి తరువాత విపక్షంలోకి వచ్చింది. ఆ పార్టీ అసెంబ్లీకి వెళ్లడం లేదు, అధినాయకత్వం కూడా పెద్దగా జనంలోకి రావడం లేదు, పార్టీ నేతలు చాలా మంది తమ నియోజకవర్గాలలో లేరని పర్సనల్ గా వర్క్ చేసుకుంటూ వ్యాపారాలు చూసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. మరి ఇరవై నెలలు ఇంతలోనే గడచాయి. అధికార పక్షం మీద ఏ మేరకు వ్యతిరేకత వచ్చిందో తెలియదు కానీ ప్రతిపక్షం మీద కూడా యాంటీ ఇంకెంబెన్సీ ఉంటుందని వైసీపీ నేతలు మరచిపోతున్నారా అన్నదే చర్చకు వస్తోంది.

ఇండికేషన్స్ కూడా :

ఇక ఈ మధ్య కొత్తగా వైసీపీ నేతలు మాట్లాడుతున్నది ఏంటి అంటే 2029లో అధికారంలోకి వచ్చేది తామే అని. ఇది సంక్రాంతి సంబరాల సాక్షిగా పాట రూపంలో తన డ్యాన్స్ రూపంలో మాజీ మంత్రి అంబటి రాంబాబు చెబితే మరో మాజీ మంత్రి పేర్ని నాని కూడా అదే అంటున్నారు. 2029లో వైసీపీ గెలుస్తుందని స్ట్రాంగ్ స్టేట్మెంట్ ఇస్తున్నారు. కడపకు చెందిన మాజీ ఎమ్మెల్సీ సతీష్ రెడ్డి ఇదే అంటున్నారు. ఏపీలో కూటమి పాలన బాగులేదని జగన్ ని దూరం చేసుకుని తాము ఎంతగానో ఇబ్బంది పడుతున్నామని జనాలు అనుకుంటున్నారని ఈ మేరకు ఇండికేషన్స్ కూడా తమకు ఉన్నాయని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెట్టినా గెలిచేది తామే అని కూడా వారు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు.

తామే ఆల్టర్నేషన్ కాబట్టి :

రాజకీయ పార్టీలు నిరంతరం ప్రజలలో ఉండాలి, ప్రజా సమస్యల మీద పోరాడాలి. అదే సమయంలో జనాల నాడి కూడా పట్టుకోవాలి. వైసీపీ విషయం తీసుకుంటే టీడీపీ కూటమికి తామే ఆల్టర్నేషన్ కాబట్టి అధికారంలోకి వచ్చేసినట్లే అని భావిస్తోంది అని అంటున్నారు. దానికి మరో లెక్క కూడా వేసుకుంటోంది అని చెబుతున్నారు 2014లో టీడీపీ గెలిచిందని, 2019లో వైసీపీ వచ్చిందని, 2024లో టీడీపీకి చాన్స్ ఇచ్చారని తిరిగి 2029లో వైసీపీకే పక్కా చాన్స్ అన్నది వైసీపీ లెక్కగా ఉంది. అంటే ఏపీ జనాలు తడవకోసారి అధికార మార్పిడి చేస్తున్నారు కాబట్టి ఈసారి తాంబూలం తమకే దక్కుతుందని అంటున్నారు. అయితే అన్ని వేళలూ ఒక్కలా ఉండవు, అన్ని తీర్పులూ ఒకే మాదిరిగా ఉండవని కూడా అంటున్నారు.

గతంలో ఉదాహరణలు :

దీనికి కాస్తా వెనక్కి వెళ్తే ఉమ్మడి ఏపీలో 1985లో టీడీపీ గెలిచింది, 1989లో కాంగ్రెస్ గెలిచింది, 1994లో టీడీపీ మరోసారి గెలిచింది, దాంతో 1999లో కచ్చితంగా కాంగ్రెస్ గెలిచి తీరుతుందని అప్పటి కాంగ్రెస్ పెద్దలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. తమ ఇళ్ళకు సున్నాలు కొట్టించేసుకున్నారు. ఇక తమదే పవర్ అని కూడా ధీమాగా ఉన్నారు. కానీ రిజల్ట్స్ చూస్తే టీడీపీకే రెండోసారి చాన్స్ ఏపీ ప్రజలు ఇచ్చారు. అలా గతంలో ఉదాహరణలు ఉన్నాయి. పైగా 2019 లెక్కలు 2029 నాటికి సూట్ కావని అంటున్నారు. వైసీపీ పాలన టీడీపీ పాలన బేరీజు వేసుకుని మరీ జనాలు తీర్పు ఇస్తారని అంటున్నారు. అలాగే అభివృద్ధి కూడా మరోసారి ముఖ్య పాత్ర పోషిస్తుందని అదే విధంగా పొత్తులు ఎత్తులు రాజకీయ వ్యూహాలూ కూడా కీలకమని అంటున్నారు. వీటిని పక్కన పెట్టి గెలిచేది మేమే అని ముందే కాడె వదిలేస్తే వైసీపీకి ఇబ్బందులు వస్తాయని హితైషుల నుంచి సూచనలూ వస్తున్నాయని అంటున్నారు.

## జీహెచ్ఎంసి పనుల పురోగతిపై సమీక్షా సమావేశం

హైదరాబాద్:జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులతో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ,డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ , ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి , అడిషనల్ కమిషనర్లు , జోనల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లు ,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.జీహెచ్ఎంసీ లో మున్సిపాలిటీ లు ,కార్పొరేషన్ల విలీనం ,వార్డుల విభజన అనంతరం జరిగిన తొలి సమీక్షా సమావేశం ఇది. జీహెచ్ఎంసీ లో అభివృద్ధి కార్యక్రమాలు ,పెండింగ్ వర్క్స్, శానిటేషన్ , హెచ్ సిటీ, ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ లో పలు దశల్లో ఉన్న పనుల పురోగతి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించి హైదరాబాద్ ను క్లీన్ అండ్ గ్రీన్ సిటీ గా మార్చేందుకు ప్రణాళికల్లో భాగంగా పలువురు ఇంజనీరింగ్ అధికారులకు ప్రత్యేక విధులు కేటాయింపు వారి కార్యచరణ పై చర్చ జరిగింది.

# మున్నేరు జల దోపిడీ ఆపాలి

న్యూఢిల్లీ,అత్యంత కీలకమైన మున్నేరు పరీవాహక ప్రాంత రైతాంగ ప్రయోజనాలను ప్రక్కన బెట్టి, 5వ షెడ్యూల్ ప్రాంతాల హక్కులు, పెసా చట్టం ఉల్లంఘిస్తూ 10 టిఎంసిల మున్నేరు జలాలను మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ ద్వారా రెండు పంటలు పుష్కలంగా పండుతూ నాగార్జునసాగర్ ఆయకట్టుగా వున్న పాలేరు చెరువుకు తరలించడం అన్యాయం, అక్రమం. మున్నేరు నీరు ఆ ప్రాంత ప్రజల జీవనాధారం. చట్టబద్ధమైన హక్కులను కాలరాస్తూ ప్రాజెక్టులు చేపడితే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుంది. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలం నుండి ప్రవహిస్తూన్న మున్నేరుపై దుబ్బగూడెంమద్దివంచ గ్రామాల మధ్య ఉన్న చెక్ డ్యామ్నుండి మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ (గ్రావిటీ కాలువ) ప్రారంభించబడి గార్ల మండలంలోని బుద్ధారం సమీపంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కాల్వకు అనుసంధానం చేయడం ద్వారా పాలేరు చెరువుకు 10 టిఎంసిల నీటిని తరలించనున్నారు.మే 17, 2025న మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ నిర్మాణానికి 162.54 కోట్ల రూపాయల నిధులు మంజూరి చేస్తూ జీవో నెంబర్ 98ని ఖమ్మం జిల్లా మంత్రుల ప్రమేయంతో కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసింది. మున్నేరు-పాలేరు లింకు కెనాల్ నిర్మాణం కోసం గార్ల మండలంలో 9.5 కిలోమీటర్ల పొడవున భారీ కాలువ తవ్వనున్నారు. ఈ కాలువ క్రింద చిన్న సన్నకారు పేద గిరిజన రైతులు 350 ఎకరాల వ్యవసాయ సాగు భూములను కోల్పోనున్నారు. ఒక చుక్క నీరు కూడా మున్నేరు పరీవాహక ప్రాంత రైతాంగానికి ఇవ్వడం లేదు. ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం నియోజిక వర్గాలలో 60 వేల ఎకరాలకు సాగు నీరు, ప్రజలకు త్రాగునీరు అందించాల్సిన మున్నేరు పప్రాజెక్టను 60 సంవత్సరాలుగా ప్రభుత్వాలు చారిత్రక నిర్లక్ష్యం చేస్తూన్నాయి. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం మున్నేరు ప్రాజెక్టు నిర్మాణానికి 131.67 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తూ తేది 24 జూన్ 2009న జీవో నెంబర్ 1076ను విడుదల చేసింది, కానీ మున్నేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతాన్ని సీతారామ ప్రాజెక్ట్ ఆయకట్టులో కలుపుతూ కెసిఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. స్వార్థ పూరిత రాజకీయ ప్రయోజనాలకు సీత రామ ప్రాజెక్ట్ బలిపశువుగా మారి మున్నేరు ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతానికి సీతారామ జలాలు రాకుండా పోయాయి.సీత రామ ప్రాజెక్ట్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో చేసిన తప్పిదాన్ని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం సరిదిద్దాల్సి వుండగా, అదే తప్పిదాన్ని యధాతథంగా కొనసాగించడం ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యానికి, తెలితక్కువ తనాన్ని



తేటతెల్లం చేస్తుంది. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండలంలో నిర్మించనున్నమున్నేరు పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఖమ్మం జిల్లా పాలేరులో వర్చువల్గా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిసింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్, మున్నేరు ప్రాజెక్టు, మున్నేరుపాలేరు లింక్ కెనాల్, తదితర నీటి ప్రాజెక్టల విషయంలో ఆయా ప్రాంతాల నీటి అవసరాలను, చారిత్రక , భౌతిక, వాస్తవిక అంశాలను వెల్లడించకుండా ఖమ్మం జిల్లా మంత్రులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తప్పుదారి పట్టిస్తున్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు ఈ ప్రాజెక్టల పట్ల ఖమ్మం జిల్లా మంత్రుల వైఖరిని తీవ్రంగా పరిగణిస్తున్నారు. వ్యతిరేకతలు, అభ్యంతరాలు ఉన్నప్పటికీ మున్నేరుపాలేరు లింక్ కెనాల్ నిర్మాణం చేపట్టడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తుంది. మున్నేరు నదిపై మున్నేరు ప్రాజెక్ట్ (మున్నేరు రిజర్వాయర్) కడితే గార్ల, బయ్యారం మండలాల్లోని వేల ఎకరాలకు నీరు అందుతుంది.కానీ ఆ పనులు పక్కన పెట్టి కేవలం తరలింపు కెనాల్పై దృష్టి పెట్టడం వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలను ఎండగాడుతూ స్థానిక ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. మున్నేరు పరీవాహక ప్రాంత ప్రజాభీష్టం మేరకు మున్నేరు - పాలేరు లింక్ కెనాల్ను విరమించుకుంటూ మున్నేరు - పాలేరు లింక్ కెనాల్, నిర్మాణం కోసం ఇచ్చిన జిఒను రద్దు చేసి ప్రభుత్వం తన విజ్ఞతను చాటాలి. మున్నేరు నీటిపై ఆ ప్రాంత ప్రజలకు ఉన్న సహజ సిద్ధమైన హక్కులను కాపాడుకోవడానికి న్యాయ పోరాటంతోపాటు ప్రజాపోరాటం చాలా అవసరం. మున్నేరు- పాలేరు లింక్ కెనాల్ కంటే మున్నేరు ప్రాజెక్టు నిర్మాణమే ఆ ప్రాంత సుస్థిర అభివృద్ధికి ఏకైక మార్గం.


# ట్రంప్ పుణ్యం.. తప్పని వాణిజ్య యుద్ధం?



వాషింగ్టన్:మొండివాడు రాజుకంటే బలవంతుడంటారు. కానీ, రాజే మొండివాడైతే ఇక చెప్పేందుకు ఏముంటుంది? అగ్రరాజ్యం అమెరికాను ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఏడాది క్రితం రెండోసారి డొనాల్డ్ ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించడానికి ముందువరకూ ప్రపంచ దేశాలకు అమెరికా పెద్ద దిక్కుగా ఉంటూ, పెద్దన్న పెత్తనం చెలాయించేది. మంచీచెడూ చెబుతూ, వీలైనంతవరకూ దేశాల మధ్య ఘర్షణలను నివారిస్తూ, తలలో నాలుకగా వ్యవహరించేది. ఒకవైపు స్వీయ ప్రయోజనాలను పరిరక్షించుకుంటూనే, ఇతర దేశాల పట్ల సహానుభూతిని కనబరిచేది. ట్రంప్ వచ్చాక ఈ పరిస్థితిలో పెనుమార్పులు చోటు చేసుకుంటున్నాయి. దేశ ప్రయోజనాల పేరిట ఇతర దేశాల ఆక్రమణకు సైతం అమెరికా తెగబడుతోంది. మొన్నటికి మొన్న మాదక ద్రవ్యాలను అమెరికాకు దొంగచాటుగా పంపిస్తున్నారనే నెపంతో సైనికదాడి జరిపి, వెనెజువెలా అధ్యక్షుడిని నిర్బంధించి, అక్కడ కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు ట్రంప్ కన్ను గ్రీన్లాండ్పై పడింది.డెన్మార్క్ దేశంలో భాగంగా ఉన్న గ్రీన్?లాండ్?ను చేజిక్కించుకునే క్రమంలో ఆయన ఇతర దేశాలతో వైరాన్ని కొని తెచ్చుకుంటున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ద్వీపంగా పేరొందిన గ్రీన్?లాండ్ ను దక్కించుకోవాలనే అమెరికా ఆలోచన ఈనాటిది కాదు. దాదాపు ఎనభై ఏళ్ల క్రితమే గ్రీన్?లాండ్ కోసం 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని అమెరికా ఇవ్వజూపితే, డెన్మార్క్ నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. భౌగోళికంగా డెన్మార్క్ దేశంలో భాగంగా ఉన్న గ్రీన్?లాండ్?కు 1979లో జరిగిన రెఫరెండంలో స్వయంప్రతిపత్తి లభించింది. అయినప్పటికీ రక్షణ, విదేశీ వ్యవహారాలను డెన్మార్క్ పర్యవేక్షిస్తుంది. అటు రష్యా, బ్రిటన్, ఇటు అమెరికా, పలు ఐరోపా దేశాలకు నడిమధ్యన ఉండటంతో గ్రీన్?లాండ్ అనేక దేశాలకు కీలకప్రాంతంగా మారింది. ఈ ప్రాంతంపై అమెరికాయే కాదు, రష్యా, చైనా కూడా కన్నువేశాయి. ఇప్పుడు తాము గ్రీన్?లాండ్?ను దక్కించుకోకపోతే, ఆ పనిని రష్యా లేదా చైనా చేస్తాయన్న ట్రంప్ వాదన అర్థరహితం. అమెరికాకు భద్రతపరంగా గ్రీన్?లాండ్ వ్యూహాత్మక ప్రాంతం అయితే కావచ్చు. అంతమాత్రాన నయానో భయానో డెన్మార్క్ మెడలు వంచి, గ్రీన్లాండ్ను దక్కించుకోవాలనే దురాలోచన సహించరానిది.అంతర్జాతీయ చట్టాలను తోసిరాజని ట్రంప్ సాగిస్తున్న దురాక్రమణ ఇతర దేశాలకు ఒక తప్పుడు ఉదాహరణగా మారే ప్రమాదం లేకపోలేదు. అమెరికా బాటలోనే నడిచి, తైవాన్?ను చైనా ఆక్రమించుకుంటే ఏం చేస్తారన్న అమెరికన్ కాంగ్రెస్ సభ్యుల ప్రశ్నకు ట్రంప్ వద్ద సమాధానం లేదు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా పేరొందిన అమెరికా.. ట్రంప్ నాయకత్వంలో తిరోగమన పథంలో పయనిస్తోందనడానికి ఇంతకంటే ఉదాహరణ మరొకటి లేదు. గ్రీన్?లాండ్?ను దక్కించుకోవాలన్న ట్రంప్ దురుద్దేశానికి కేవలం భద్రతాపరమైన అంశాలే కాదు, ఆ ప్రాంతంలో దొరికే అరుదైన ఖనిజాలు కూడా కారణమని చెప్పవచ్చు. ఎనభై శాతం మంచుతో నిండి ఉండే గ్రీన్?లాండ్?లో నికెల్, కోబాల్ట్, బంగారం వంటి నిక్షేపాలు అపారంగా ఉన్నాయన్న సంగతి గమనార్హం. నాటోలో అమెరికా, డెన్మార్క్.. రెండూ సభ్యత్వ దేశాలే. యురోపియన్ యూనియన్ (ఇయు) లోనూ డెన్మార్క్ సభ్యత్వ దేశం కావడంతో తాజా పరిణామం అమెరికాకు, ఇయు దేశాలకూ మధ్య వైరంగా మారుతోంది. తన దురాక్రమణ యత్నాన్ని ఖండించాయన్న అక్కసుతో ఎనిమిది ఇయు దేశాలపై ట్రంప్ సుంకాల కొరడా ఝుళిపించారు.ఇందుకు ప్రతిగా అమెరికాపై ట్రేడ్ బజూకా అస్త్రాన్ని ప్రయోగించాలని ఇయు దేశాలు యోచిస్తున్నాయి. భారీ సుంకాలు, ఆర్థిక ఆంక్షలు విధించి, ఆర్థికంగా తమను దెబ్బ తీయాలనుకున్న దేశాల పెట్టుబడులను తిరస్కరించడం, ఆయా దేశాల దిగుమతులపై అదనపు సుంకాలు విధించడం వంటి నిబంధనలతో యురోపియన్ యూనియన్ దేశాలు రూపొందించుకున్న సరికొత్త వాణిజ్య విధానమే ట్రేడ్ బజూకా. ట్రంప్ తమపై విధించిన సుంకాలకు బదులుగా అమెరికా ఉత్పత్తులపై 9300 కోట్ల యూరోల సుంకాలు విధించాలని నిర్ణయించిన ఇయు దేశాలు, దీనిపై తుది నిర్ణయం తీసుకునేందుకు త్వరలో భేటీ కాబోతున్నాయి. ఇది కార్యరూపం దాల్చితే ప్రపంచ దేశాల మధ్య వాణిజ్య యుద్ధం తప్పకపోవచ్చు. సుంకాల రంకెలు వేస్తున్న ట్రంప్?కు ముకుతాడు వేసేందుకు ఇంతకుమించిన మరో మార్గం ఇతర దేశాలకు కనిపించడం లేదన్న సంగతి అర్థం చేసుకోదగినదే. ఈ ప్రయత్నంలో ఇతర దేశాలనూ కలుపుకుని పోవడంవల్ల అమెరికాను అదుపు చేసే అవకాశం ఉండవచ్చు

## ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన ఇంటి స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గం

నంద్యాల:ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఇంటి స్థలాలు ఇచ్చిందని, ఆ స్థలాలు కబ్జా చేయాలనుకోవడం దుర్మార్గమైన చర్య అని వికలాంగులకు న్యాయం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఈ సమస్య తీసుకొని వెలుతానని, వికలాంగులకు న్యాయం జరిగేందుకు తాను అండగా ఉంటానని, భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేకుంటే ప్రభుత్వంకు చెడ్డపేరు వస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.బుధవారం నంద్యాల జిల్లా నందికొట్కూరులోని బైరెడ్డి నివాసం లో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బైరెడ్డి మాట్లాడుతూ 2004 వ సంవత్సరంలో నందికొట్కూరు పట్టణంలోని పగిద్యాల రోడ్డులో సర్వే నెంబర్ 229ం, 229ఎ లో 12 ఎకరాల 5 సెంట్ల స్థలాన్ని తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో నేను వికలాంగులకు ఇంటి స్థలాలకు కేటాయించడం జరిగిందనీ.450 ప్లాట్లను పంపిణీ చేశామన్నారు. నా హయం తర్వాత ఎంతో మంది ఎమ్మెల్యేలు వచ్చిన వికలాంగుల ను ఎవ్వరూ కదిలించలేదన్నారు. దివ్యాంగులకు హౌసింగ్ కాలనీ ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న మేము వీరు భవిష్యత్తు బాగు పడితే ఒక 4000 మందికి నివాసం ఏర్పాటు చేసిన వారమౌతమని అనుకున్నాం అన్నారు.అయితే ఇప్పుడు ఒక దేవాదాయ శాఖ వారు ఒక బోర్డును వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో బోర్డు ఏర్పాటు చేశారని, అక్కడి భూమిలో గల స్థలాన్ని చదను చేయించి ఒక టీడీపీ నాయకుడు కబ్జా చేయాలని ప్రయత్నం చేయడం చూస్తే



వీరి ఆగడాలకు అంతులేకుండా పోతున్నాయని బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చాలా స్థలాలను కబ్జా చేస్తూ దౌర్జన్యాలకు పలుకుతున్న వీరిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాననీ, దేవాదాయశాఖలో కలుపుకుని ఈ వికలాంగుల స్థలాన్ని కొట్టేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని.ప్రభుత్వ కార్యాలయాల్లో తిష్టవేసి వీరి పనులు జరిపించుకోవడం చేస్తున్న వీరిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని.వికలాంగులకు జరుగుతున్న ఈ అరాచక అన్యాయాన్ని కచ్చితంగా అడ్డుకుని వీరి న్యాయం జరిగేంతవరకు పోరాటం సాగిస్తామని బైరెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు.

## పోలీసుల అదుపులో ఆదివతి

తిరువనంతపురం,అబద్ధం ఊరు మొత్తం తిరిగేలోపు నిజం గడప దాటుతుంది అంటారు. కానీ, అబద్ధాల వల్ల చాలామంది జీవితాలు ప్రభావితం అవుతుంటాయి. ఊహించని విధంగా మారిపోతుంటాయి.. కొన్ని సందర్భాలలో జరగకూడని దారుణాలు చోటు చేసుకుంటాయి. అటువంటిదే ఈ సంఘటన కూడా.ఆ వ్యక్తి పేరు దీపక్. కేరళ రాష్ట్రంలో ఓ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇటీవల అతడు కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వం నడిపే బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో బస్సులో సీట్ లేకపోవడంతో నిలబడి ప్రయాణించాడు. అతని ముందు ఒక యువతి ఉంది. ఆ యువతికి, అతనికి చాలా దూరమే ఉంది. అయినప్పటికీ ఆమె సెల్ఫీ వీడియో తీసుకొని.. తనను అతడు అసభ్యంగా తాకాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వాస్తవానికి ఆ వీడియోలో అతడు ఆమెను తాకుతున్నట్టుగాని.. ఇబ్బంది పెడుతున్నట్టు గాని కనిపించలేదు.సోషల్ మీడియాలో ఆ వీడియో విస్తృతంగా కనిపించడంతో దీపక్ అవమానానికి గురయ్యాడు. అసలే సున్నిత మనస్కుడైన దీపక్ తన గదిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో అతడు నివసించే గోవిందాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీపక్ వ్యవహారం కేరళ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఎవరితోనూ గొడవలు పెట్టుకోకుండా.. మర్యాదపూర్వకంగా వ్యవహరించే దీపక్ మీద ఆ యువతి ఆ స్థాయిలో ఆరోపణలు చేయడం కలకలం సృష్టించింది. దీంతో స్థానికులు ఈ విషయాన్ని మీడియా ద్వారా బయటపెట్టారు. అది కాస్త సోషల్ మీడియా లోకి ఎక్కింది. ద్వారా దీపక్ కు దేశ వ్యాప్తంగా సానుభూతి పెరిగింది.ఈ వ్యవహారం కేరళ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వరకు వెళ్లడంతో.. విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వాస్తవాలను బయటపెట్టే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఈ వ్యవహారంలో దీపక్ ప్రమేయం లేదని.. అతడు ఎటువంటి అసభ్యకరమైన ప్రవర్తనకు పాల్పడలేదని తేలింది. దీంతో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంత పోలీసులు ఆ యువతిపై కేసు నమోదు చేశారు.. ప్రస్తుతం ఆదివతి పోలీసుల అదుపులో ఉంది. దీపక్ మీద ఆమె ఆరోపణ చేయడం వెనక బలమైన కారణం ఉందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఆమె ఈ ప్రయత్నం చేసిందని.. కానీ ఆమె చేసిన ఈ పని వల్ల ఒక వ్యక్తి నిండు జీవితం బలైపోయిందని నెటిజన్లు వాపోతున్నారు.

## మరో గుడ్ న్యూస్..

హైదరాబాద్,తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం ప్రకటించింది. తాజాగా సంక్రాంతి వేళ ఉద్యోగులకు ఒక డీఏ విడుదల చేసిన ప్రభుత్వం.. బకాయిల విషయంలో గతంలో ఇచ్చిన హామీకి కట్టుబడి నిధుల ను జమ చేస్తున్నట్లు వెల్లడించింది.అదే సమయంలో రిటైర్ అవుతున్న ఉద్యోగుల ప్రయోజనాలు దక్కే విధంగా నిర్ణయం తీసుకుంటామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. ఇక.. ఇప్పుడు కాంట్రాక్టు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం తీపికబురు చెప్పింది.తెలంగాణ లో పని చేసే కాంట్రాక్టు.. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా సంక్రాంతి సమయంలో సీఎం రేవంత్ స్వయంగా డీఏ విడుదల పైన ప్రకటన చేసారు. దీని కారణంగా ప్రభుత్వం పైన రూ 227 కోట్ల మేర భారం పడుతుందని వివరించారు. తమ ప్రభుత్వం ఉద్యోగులకు ప్రతీ నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తుందని... ప్రతీ ఉద్యోగికి రూ 1.02 కోట్ల మేర భీమా అమలు చేస్తున్నామని చెప్పకొచ్చారు. అదే సమయంలో క్రాంటాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రయోజనం కలిగేలా నిర్ణయం ప్రకటించారు. వారికి సైతం రెగ్యులర్ ఉద్యోగుల తరహాలోనే నేరుగా ప్రతీ నెలా ఒకటో తేదనే వారి బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమ కానున్నాయి. ఏప్రిల్ నుంచి ఈ విధానం అమలు చేయాలని డిసైడ్ అయ్యారు.కాగా, ప్రస్తుతం ఔట్ సోర్సింగ్.. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా వేతనం అందుతోంది. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేస్తే..ఆ ఏజెన్సీలు ఉద్యోగుల ఖాతాల్లో నెల వారీ వేతనం జమ చేసేవి. అయితే, కొన్ని ఏజెన్సీల తీరు పైన ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. కొన్ని ఏజెన్సీలు ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాల్లో కోత విధిస్తు న్నాయి. కొన్ని ఏజెన్సీలు నకిలీ ఉద్యోగులను సృష్టించి అక్రమంగా ప్రభుత్వం నుంచి వేతనాలు పొందుతున్నాయి. అదే సమయంలో ప్రభుత్వం జమ చేసే పీఎఫ్, ఈఎస్?ఐ నిధులను కూడా ఉద్యోగుల ఖాతాల్లో జమ చేయటం లేదనే ఫిర్యాదులు అందుతున్నాయి. దీంతో ఇలాంటి అక్రమాలకు ముగింపు పలికేందుకు ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఇక నుంచి థర్డ్ పార్టీ ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వమే వారి ఖాతాల్లో నగదు జమ చేయనుంది. దీని ద్వారా దాదాపు అయిదు లక్షల మందికి లబ్ది చేకూరనుంది.

### విశాఖలో ఇమ్మిగ్రేషన్ ఆఫీస్

విశాఖపట్టణం,విశాఖపట్నం నగరం రోజురోజుకీ విస్తరిస్తూ ఒక మెగా సిటీగా రూపుదిద్దుకుంటోంది. ఇప్పటికే పారిశ్రామిక, వాణిజ్య, పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందిన ఈ నగరానికి తాజాగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక బహుమతి అందించింది. కేంద్ర హోం శాఖఆధ్వర్యంలో పనిచేసే ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం ఉత్తరాంధ్ర ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. ఈ కార్యాలయం ప్రారంభం కావడంతో విశాఖతో పాటు చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు విదేశీ ప్రయాణాల విషయంలో పెద్ద ఊరట లభించనుంది.ఇప్పటికే మరో ముఖ్యమైన అభివృద్ధి కూడా సమీప భవిష్యత్తులో పూర్తి కాబోతోంది. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే కొన్ని నెలల్లో అందుబాటులోకి రానుంది. అక్కడి నుంచి తొలి అంతర్జాతీయ విమానం విదేశాలకు ఎగరబోతున్నట్టు సమాచారం. రానున్న రోజుల్లో అమెరికా, ఆస్ట్రేలియా సహా పలు దేశాలకు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. అలాంటి పరిస్థితుల్లో ఇమ్మిగ్రేషన్ సేవలు తప్పనిసరి కావడంతో విశాఖలోనే ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం సమయోచిత నిర్ణయంగా భావిస్తున్నారు.ఇంతవరకూ విశాఖ లేదా ఉత్తరాంధ్ర ప్రాంతాల నుంచి విదేశాలకు వెళ్లాలనుకునే వారు తప్పనిసరిగా హైదరాబాద్ లేదా చెన్నై నగరాలకు వెళ్లి అక్కడ ఇమ్మిగ్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాల్సి వచ్చేది. దీనివల్ల సమయం, ఖర్చు రెండూ ఎక్కువయ్యేవి. ఇప్పుడు ఈ సదుపాయం నేరుగా విశాఖ లో లభించనుండటంతో ప్రజలకు పెద్దగా ఉపశమనం కలగనుంది. విదేశీ ఉపాధి, ఉన్నత విద్య, వ్యాపార అవసరాల కోసం వెళ్లే వారి సంఖ్య ఈ ప్రాంతంలో వేగంగా పెరుగుతోంది. ఈ అవసరాలను దృష్టిలో పెట్టుకునే కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. విశాఖకు అంతర్జాతీయ హోదా మరింత బలపడేందుకు ఈ ఇమ్మిగ్రేషన్ బ్యూరో కార్యాలయం కీలకంగా మారనుంది. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం విశాఖలో ఈ కార్యాలయం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరగా, వెంటనే సానుకూల స్పందన లభించడం విశేషం. ఇప్పటివరకు దేశీయ విమానాలకే పరిమితమైన విశాఖ విమానాశ్రయ కార్యకలాపాలు, ఇకపై అంతర్జాతీయ స్థాయికి చేరుకోనున్నాయి. అందుకు అనుగుణంగా అవసరమైన మౌలిక వసతులు అందుబాటులోకి తేవడం కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది. రాబోయే రోజుల్లో అంతర్జాతీయ ప్రయాణికుల రాకపోకలతో పాటు కార్గో విమాన సేవలు కూడా

